ఓటరు జాబితా సవరణల్లో జాగ్రత్త వహించాలి

● కలెక్టర్ నారాయణరెడ్డి

బోయవాడ రెసిడెన్షియల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 24 : ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా చూపట్టనున్న మార్పులు, చేర్పులను జాగ్రత్తగా చేపట్టాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా సవరణపై మంగళవారం రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి కలెక్టర్ హాజరయ్యారు. అనంతరం స్థానిక అధికారుల సమావేశంలో మాట్లాడుతూ ఓటర్ జాబితా పరిశీలనలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను పక్కాగా చేపట్టాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పూర్ణచంద్ర, శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీఓలు శ్రీదేవి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనం పూర్తి నాణ్యతతో ఉండాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సి. నారాయణరెడ్డి హెచ్చరించారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని బోయవాడ పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేశారు. 6,7 తరగతుల విద్యార్థులతో మాట్లాడారు. అల్పాహారం తక్కువగా ఇస్తున్నారని, దోమల బెడద, దుప్పట్ల కొరత ఉందని, నోట్ బుక్స్, యూనిఫామ్ కావాలని విద్యార్థులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మెనూ ప్రకారం కాకుండా తగ్గించి భోజనం పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు కోరినవన్నీ వారం రోజుల్లో అందిస్తామని, బాగా చదువుకోవాలని సూచించారు. పాఠశాలలో అవసరమైన వసతులను వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు. ఆయన వెంట ఎంఈఓ అరుంధతి, ఇన్‌చార్జి స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ ఉన్నారు.

క్రీడలతో ఉద్యోగుల మధ్య స్నేహభావం

● అటవీశాఖ కన్జర్వేటర్ శివానీ డోగ్ర

జ్యోతిని వెలిగించి క్రీడలు ప్రారంభిస్తున్న శివానీడోగ్ర

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 24 : క్రీడలతో ఉద్యోగుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఏర్పడుతుందని కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శివానీ డోగ్ర అన్నారు. జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన జోనల్ లెవల్ ఫారెస్ట్ స్పోర్ట్స్ మీట్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. విధినిర్వహణలో ఉన్న ఉద్యోగులకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల వారు ఒత్తిడి నుంచి దూరమై మానసిక ప్రశాంతత పొందుతారన్నారు. జోనల్ స్థాయి పోటీలకు నల్లగొండ, యాదాద్రి, సూర్యాపేట, జనగాం జిల్లాలకు చెందిన 210 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. డీఎఫ్ఓ రాజశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగులకు క్రికెట్, వాలీబాల్, షాట్‌పుట్, క్యారమ్, చెస్ పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీలు బుధవారం ముగియనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎఫ్‌డీఓ నాగభూషణం, ఎఫ్ఆర్‌డీఓ వీరేంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులు సమతుల ఆహారం తీసుకోవాలి

● డీఈఓ భిక్షపతి

మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

హాలియా, సెప్టెంబర్ 24 : విద్యార్థినులు ప్రతి రోజూ సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, అప్పుడే చదువుపై పూర్తి శ్రద్ధ వహించగలుగుతారని జిల్లా విద్యాధికారి భిక్షపతి అన్నారు. పోషణ మాసంలో భాగంగా మంగళవారం హాలియా కేజీబీవీలో కిశోర బాలికలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిరుధాన్యాలు, సీజనల్ పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. ఎంఈఓ బాలూనాయక్, ఐసీడీఎస్ ఏసీడీపీఓ సువర్ణ, కేజీబీవీ ప్రిన్సిపాల్ హైమావతి, సూపర్‌వైజర్ సరిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

● సీపీఎం రాష్ట్ర నాయకుడు జూలకంటి రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 24: రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో ప్రజలు విష జ్వరాల బారిన పడి అల్లాడుతున్న పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. గ్రామాల్లో కనీసం వైద్య సదుపాయాలు లేక పేద ప్రజలు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అర్హులైన వారికి డబుల్ బెడ్రూంలు, రేషన్‌కార్డులు, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందించాలని కోరారు. సమావేశంలో సీపీఎం నాయకులు డబ్బికార్ మల్లేశ్, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, అంజద్, లక్ష్మీనారాయణ, దయానంద్, నాయకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి :ఎంఎస్ఓ

చందంపేట, సెప్టెంబర్ 24 : గ్రామీణ ప్రాంత ప్రజలు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని మండల ప్రత్యేకాధికారి సామేల్ జాకోబ్ సూచించారు. మంగళవారం మండలంలోని ముర్పునూతల గ్రామ అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల బరువును పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి కిరణ్, హెచ్ఎం హూన్యానాయక్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ప్లాటు అమ్మబడును
సూర్యాపేట, తాళ్ళగడ్డలో 356 చ॥గ, (32 ఫీట్స్/100 ఫీట్స్) 3 ఫేస్ రోడ్స్ గల ప్లాట్ అమ్మకమునకు గలదు. చ॥గ॥ 20K ఆసక్తి గలవారు సంప్ర॥9666592626.
NLG-

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774-All

BUSINESS OFFER
★ మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు వెలుబుచ్చుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

మల్టీపర్పస్ వర్కర్లు వృత్తి నైపుణ్యం పెంచుకోవాలి

● జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

నల్లగొండలో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 24 : గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు వృత్తిపరంగా నైపుణ్యం కలిగి ఉండాలని జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో తాగు నీటి సరఫరా పైపుల్లో లీకేజీలు లేకుండా చూసుకోవాలన్నారు. వాటర్ ట్యాంక్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలన్నారు. అనంతరం మండలంలోని అన్నెపర్తి గ్రామాన్ని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ ఖాద్రితో కలిసి ఆయన సందర్శించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీలత, డీఈఈ బి. సంపత్, ఎ.రవి, ఏఈ షఫిమొద్దీన్, గంగా భవాని,అజిత్, మీనా కుమారి పాల్గొన్నారు.

తాగునీటి సహాయకులు చిత్తశుద్ధితో పని చేయాలి

నకిరేకల్ : గ్రామాల్లో తాగునీటి సరఫరా విషయంలో సహాయకులు చిత్తశుద్ధితో పనిచేయాలని మిషన్ భగీరథ(గ్రిడ్) ఈఈ వంశీ కృష్ణ సూచించారు. నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూర్, శాలిగౌరారం మండలాలకు చెందిన గ్రామ మంచినీటి సహాయకులకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సహాయకులు గ్రామాల్లో మంచి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని, మైనర్ రిపేర్లు వస్తే ఎప్పటికప్పుడు సరిచేసుకోవాలని, నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం హ్యాండ్ పంప్, మోటర్ల రిపేరు వంటి వాటిపై మాస్టర్ ట్రైనర్ అజీముద్దీన్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ(గ్రిడ్) డిప్యూటీ ఈఈ రాజ్‌కుమార్, మిషన్ భగీరథ(ఇంట్రా) డీఈఈ ఎ.నర్సింహ, ఎంపీడీఓ చంద్రశేఖర్, ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్, ఏఈలు ఎం. మాధవి, అశోక్, జె.నవీన్, రాంబాబు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయ పాలన పాటించకుంటే చర్యలు

● డీటీసీఓ కల్యాణచక్రవర్తి

రికార్డులు పరిశీలిస్తున్న డీటీసీఓ కల్యాణచక్రవర్తి

త్రిపురారం, సెప్టెంబర్ 24: పీహెచ్‌సీ సిబ్బంఆది సమయపాలన పాటించపోతే చర్యలు తప్పవని జిల్లా టీబీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సిబ్బంది పీహెచ్‌సీలో, గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పీహెచ్‌సీకి కొత్త భవనం కోసం ప్రభుత్వానికి నివేదించాలని డాక్టర్ రమావత్ శంకర్‌నాయక్ ఆయనను కోరారు. ఆయన వెంట సీహెచ్‌ఓ వెంకటయ్య, సూపర్‌వైజర్లు కమలమ్మ, పుట్ట గోపాల్‌రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ వెంకన్న ఉన్నారు.

మొబైల్ షాప్ యజమానుల నిరసన

నిరసన తెలుపుతున్న మొబైల్ దుకాణాల నిర్వాహకులు

నల్లగొండ, సెప్టెంబర్24 : స్థానికంగా ఉన్న రాజస్థాన్ మార్వాడీ వ్యాపారులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ జిల్లా కేంద్రంలోని మొబైల్ దుకాణాల యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం దుకాణాల బంద్ పాటించారు. అనంతరం పట్టణంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ మార్వాడీ వ్యాపారులు నాణ్యతలేని మొబైల్స్, వాటి విడిభాగాలను తక్కువ ధరకు విక్రయిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వారు తక్కువ ధరకు మొబైల్స్ విక్రయించడం వల్ల స్థానికుల దుకాణాలు నడువడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ఆయా షాపులను తనిఖీ చేసి క్వాలిటీ చెక్ చేయాలని కోరారు. కార్యక్రమంలో అరుణ్, రవి, శ్రీను, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలను సేవిస్తే కఠిన చర్యలు

● వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి

గంజాయి ముట్టబోమని ప్రమాణం చేయిస్తున్న సీఐ

నీలగిరి, సెప్టెంబర్ 24 : మాదక ద్రవ్యాలను సేవించినా, రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. నల్లగొండ పట్టణంలో గంజాయి సేవిస్తూ పోలీసులకు పట్టుబడిన 61 మంది యువకులకు మంగళవారం వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి గంజాయి సేవించిన, అక్రమ రవాణా చేసిన వారిని గుర్తించి పట్టుకుంటున్నట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి సేవిస్తున్నట్లు, రవాణా చేస్తున్నట్లు తెలిస్తే డయల్ 100కు లేదా సెల్ : 8712670266కు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. గంజాయి వల్ల ఆరోగ్యంపై పడే చెడు ప్రభావంపై సైకాలజిస్ట్ డాక్టర్ అనిల్‌కుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఆర్ఎస్ఐ కాంతారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నెస్పీ భూముల ఆక్రమణల పరిశీలన

కాల్వవెంట భూములు పరిశీలిస్తున్న అధికారులు

నిడమనూరు, సెప్టెంబర్ 24 : మండలంలో నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు ఇరువైపులా ఉన్న భూముల్లో జరిగిన ఆక్రమణలను మంగళవారం నిడమనూరు తాసీల్దార్ జంగాల కృష్ణయ్య పరిశీలించారు. ఎన్నెస్పీ భూముల ఆక్రమణలపై ఫిర్యాదుల నేపథ్యంలో మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ్‌అమిత్ ఆదేశాల మేరకు ఎన్నెస్పీ ఈఈ లక్ష్మణ్, డీఈ గోపీనాథ్‌రెడ్డితో కలిసి వెంకటాద్రిలోని 22.263 కిలోమీటరు నుంచి ముకుందాపురం వద్ద గల 38.600 కిలోమీటరు వరకు భూములపై తాసీల్దార్ సమగ్ర విచారణ చేపట్టారు. కాల్వకు ఇరువైపులా సేకరించిన భూముల్లో అక్రమ నిర్మాణాలు, అక్రమంగా మోటర్ల ఏర్పాటుకు సంబంధించి విచారణ చేపట్టారు. ముప్పారం, వేంపాడు, బొక్కమంతల పహాడ్, ముకుందాపురం గ్రామాల్లో జరిగిన ఆక్రమణలపై వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ ఎన్నెస్పీ భూముల్లో జరిగిన అక్రమ నిర్మాణాలు, కాల్వలో అక్రమ మోటర్ల ఏర్పాటు అంశాలపై సబ్ కలెక్టర్‌కు నివేదిక అందించనున్నట్లు చెప్పారు. వారి వెంట ఎన్నెస్పీ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక వికాసం: ఎస్ఐ సతీశ్‌రెడ్డి


క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ సతీశ్‌రెడ్డి

హాలియా,సెప్టెంబర్ 24ః క్రీడలతో విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం కలుగుతుందని ఎస్ఐ సతీశ్‌రెడ్డి అన్నారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా హాలియాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బాలబాలికల క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శంకర్, ఆకారపు నరేశ్, మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నాయకులు నల్లబెల్లి జగదీశ్, కోరె రమేశ్, పీడీలు వెంకట్రాంరెడ్డి, రమేశ్, పరమేశ్, చంద్రం, నరేశ్ పాల్గొన్నారు.

నీళ్ల ట్యాంకును కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి : సీపీఎం

చిట్యాల, సెప్టెంబర్ 24 : మండంలోని వట్టిమర్తి గ్రామంలోని నీటి ట్యాంక్‌ను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం వారు గ్రామంలో కూల్చిన ట్యాంక్‌ను పరిశీలించి మాట్లాడారు. దివంగత నేత నర్రా రాఘవరెడ్డి కృషితో గ్రామంలో కృష్ణానీటి సరఫరా కోసం నిర్మించిన ట్యాంక్‌ను కొంతమంది అక్రమంగా కూల్చివేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారి వెంట నాయకులు బూరుగు విజయ్‌కుమార్, బూరుగు శ్రీను, నర్రా భిక్షంరెడ్డి, నరేందర్‌రెడ్డి, బూరుగు వెంకన్న, భాస్కర్ ఉన్నారు.

ఆలయ ధర్మకర్తల మండలి ఎన్నికకు నోటిఫికేషన్

నకిరేకల్, సెప్టెంబర్ 24 ఃమండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఎన్నికకు నోటిఫికేషన్‌ను దేవాదాయశాఖ ఉప కమిషనర్ జారీ చేసినట్లు ఆశాఖ జిల్లా సహాయ కమిషనర్ అన్నపర్తి సులోచన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు 20 రోజుల్లోపు సహాయ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆదర్శ పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడి కోసం దరఖాస్తులు

శాలిగౌరారం, సెప్టెంబర్ 24 : మండలంలోని వల్లాల గ్రామంలోని మోడల్‌స్కూల్లో ఖాళీగా ఉన్న కెమిస్ట్రీ టీచర్‌గా తాత్కాలిక ప్రాతిపదికన పని చేసేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్స్‌పాల్ సంధ్యారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, బీఈడీ చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు శుక్రవారం వరకు దరఖాస్తు చేసుకోవాలని, వారికి ఈ నెల 28న డెమో, ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు.

వివాహిత మృతిపై అడిషనల్ ఎస్పీ విచారణ

గుర్రంపోడ్, సెప్టెంబర్ 24: మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో గత నెల 29న వివాహిత అనుమానాస్పద మృతి కేసుపై మంగళవారం అడిషనల్ ఎస్పీ రాములునాయక్ విచారణ చేపట్టారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఆయన ముల్కలపల్లి గ్రామంలో మృతురాలి కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. త్వరలోనే కేసు వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

కనగల్ మండల ప్రత్యేకాధికారిగా వెంటేశ్వర్లు

బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు

నల్లగొండ సిటీ, సెప్టెంబర్ 24 : కనగల్ మండల ప్రత్యేకాధికారిగా చీఫ్ ప్లానింగ్ అధికారి వెంకటేశ్వర్లు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ప్రత్యేకాధికారిగా పనిచేసిన సదానందం బదిలీ కావడంతో ఆయన స్థానంలో వెంకటేశ్వర్లును నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు గడువు పొడిగింపు

పెద్దవూర, సెప్టెంబర్ 24: మండలంలోని చలకుర్తి నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించే పరీక్షకు దరఖాస్తు గడువును అక్టోబర్ 7 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ ఆర్.నాగభూషణం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరకాస్తు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు వెంట ప్రస్తుతం చదువుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధ్రువీకరించిన ఫొటోతో కూడిన స్టడీ సర్టిఫికెట్ జత చేయాలని పేర్కొన్నారు.

విద్యార్థులకు షూ అందజేత

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్24 : మండలంలోని రాయినిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దాతలు కాకునూరి విజయ్‌కుమార్ టై, బెల్ట్, బూట్లను అందించారు. వీటిని ఎంఈఓ మాలోతు బాలాజీ నాయక్ మంగళవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. మరో దాత తూపాటి వెంకటేశ్వర్లు మైక్ సెట్ బహూకరించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కొత్త రాఘవేంద్రప్రసాద్, పాఠశాల హెచ్ఎం శ్రీధర్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ మంద రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిండి ప్రాజెక్టు పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చందంపేట, సెప్టెంబర్ 24 : డిండి ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద నీరు వచ్చి చేరుతున్నందున ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ శాఖ అధికారులు ఫయాజ్, రాధ సూచించారు. డిండి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి అలుగుపారే అవకాశం ఉందని, మొత్యతండా, పోల్యానాయక్‌తండా, అచ్చంపేటపట్టి, నక్కలగండి, దేవరచర్ల, బొల్లారం, ఉస్మాన్‌కుంట, యల్మలమంద, చాపలగేటు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు.

గోవిందమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

గోవిందమ్మ కుటుంబానికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ స్పీకర్ మదనాచారి, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 24: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అన్నభీమోజు నాగార్జునాచారి మాతృమూర్తి అన్నభీమోజు గోవిందమ్మ ఇటీవల మృతి చెందారు. ఆదివారం స్థానిక జేఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆమె దశదిన కర్మకు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి, మాజీ స్పీకర్ సిరికొండ మదనాచారి, సాహిత్యఅకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ హాజరై గోవిందమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు దుర్గంపూడి నారాయణరెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, కుందూరు వీరకోటిరెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, హాతీరాంనాయక్, బాలాజీనాయక్, భిక్షంగౌడ్, సోము సైదిరెడ్డి, లక్ష్మీనారాయణ, ఎండీ.షోయబ్ ఉన్నారు.

మిర్యాలగూడ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 24: మిర్యాలగూడ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా తీర్చి దిద్దుదామని, అందుకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది సహకారం అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మున్సిపల్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ మాట్లాడుతూ త్వరలోనే మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించి సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్మగూడెం వాసికి ఉత్తమ కాంట్రాక్టర్ అవార్డు

అవార్డు అందుకుంటున్న వెంకటనర్సిరెడ్డి

పెద్దవూర, సెప్టెంబర్ 24: మండలంలోని వెల్మగూడెం గ్రామానికి చెందిన దాచిరెడ్డి వెంకటనర్సిరెడ్డికి రాష్ట్ర స్థాయి ఉత్తమ కాంట్రాక్టర్ అవార్డు లభించింది. మంగళవారం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో జరిగిన గుర్రం కోటిరెడ్డి మెమోరియల్ అవార్డుల ప్రదానోత్సవంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్ ఎంకే.కృష్ణ చేతులమీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. డీవీఎన్.రెడ్డి బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్‌గా, రాష్ట్ర బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్‌గా పనిచేశారు. ఆయనకు అవార్డు రావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన

మాట్లాడుతున్న ఉద్యానవన అధికారి సాయిబాబా

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 24 : రైతులు ఆయిల్ పామ్ తోటలు సాగు చేయడం ద్వారా లాభాలు ఆర్జించవచ్చని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి వీఎస్ సాయిబాబా అన్నారు. మంగళవారం స్థానిక రైతువేదికలో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 10వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటలు సాగవుతున్నయన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై మొక్కలు, ఎరువులు సరఫరా చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యానవన జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, ఏఓ సైదానాక్, యాదగిరి, శ్యాంసుందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ నర్సింగ్‌రావు

మాడ్గులపల్లి, సెప్టెంబర్ 24: మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో మంగళవారం ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ ఓపెన్‌ఫోరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ నర్సింగ్‌రావు మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పనులపై, నర్సరీల్లో మొక్కల పెంపకంపై పంచాయతీ కార్యదర్శులకు, టీఏలకు, ఎఫ్ఏలకు పలు సూచనలు చేశారు. ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అధికారులు వేణుగోపాల్‌రావు, మహ్మద్ ఘోరి, గౌతమి, ఫసియొద్దీన్, ఎంపీడీఓ సంగీత, ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డి, బాలూనాయక్, యాదగిరి పాల్గొన్నారు

ఇన్‌స్పైర్‌లో జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థినికి సన్మానం

విద్యార్థిని సోనియాను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

త్రిపురారం, సెప్టెంబర్ 24: ఇన్‌స్పైర్ మనక్‌లో జాతీయస్థాయికి ఎంపికైన మండలంలోని దుగ్గేపల్లి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థిని సంక్రాంతి సోనియా, గైడ్ టీచర్ ముదిరెడ్డి రాంరెడ్డిని మంగళవారం హెచ్ఎం కె.బాబు, ఉపాధ్యాయులు సన్మానించారు. గత నెలలో మండలస్థాయి ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను సన్మానించారు.

పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలి

● డీఎల్‌పీఓ రాఘవరావు

చందంపేట, సెప్టెంబర్ 24 : గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డీఎల్‌పీఓ రాఘవరావు ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలు కురుస్తున్న తరుణంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా, విద్యుత్ సమస్య రాకుండా చూడాలని సూచించారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి సామ్యూల్ జాకోబ్, ఎంపీడీఓ లక్ష్మి పాల్గొన్నారు.